జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యను తన చాంబర్‌లోని కుర్చీలో కూర్చుబెడుతున్న తెలంగాణ తొలి సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పక్కన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ప్రజానేతకు నీరా'జనం'

- 'పాలంబాట'కు పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పర్యటనతో పార్టీ శ్రేణుల్లో జోష్

ముస్తాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పర్యటన కోసం ముస్తాబాద్ మండలం నుంచి వెళ్తున్న నాయకులు

వేములవాడ, ఏప్రిల్ 5: సాగునీరందక ఎండిపోయిన పంటపొలాలను పరిశీలించేందుకు ఉమ్మడి జిల్లాకు విచ్చేసిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలు నీరాజనం పలికారు. పొలంబాట కార్యక్రమంలో భాగంగా సాగునీరందక ఎండిపోయిన రైతుల పంటపొలాల వద్దకు బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున చేరుకొన్నారు. కేసీఆర్ జిందాబాద్.. వద్దురా కాంగ్రెస్ పాలన.. అంటూ నినదించారు. పార్టీ శ్రేణులు, జనం పెద్ద ఎత్తున తరలిరాగా, రైతులతో మాట్లాడేందుకు పక్కకు జరగాలని స్వయంగా కేసీఆర్ కార్యకర్తలకు నిర్దేశించారు.

జోష్ నింపిన అధినేత పర్యటన..

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జిల్లా పర్యటన పార్టీ శ్రేణుల్లో జోష్ నింపింది. భారీ వాహన కాన్వాయ్‌తో బోయినపల్లి మండలానికి చేరుకోగా, ఎండిన పంట పొలాలను చూసి అక్కడి నుంచి మధ్య మానేరు జలాశయం పరిశీలించారు. తర్వాత సిరిసిల్లకు చేరుకున్నారు. కేసీఆర్ వెంటజడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, సుంకె రవిశంకర్, నాయకులు చల్మెడ లక్ష్మీనరసింహారావు, గెల్లు శ్రీనివాస్, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, తదితరులు ఉన్నారు.

పర్యటనకు తరలిన పార్టీ శ్రేణులు

సిరిసిల్ల రూరల్/ముస్తాబాద్, ఏప్రిల్ 4: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ శుక్రవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎండిన పంటల పరిశీలించగా, తంగళ్లపల్లి మండల బీఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులు తరలివెళ్లారు. ఇక్కడ ఎంపీపీ పడిగెల మానస, మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సింగిల్‌విండో చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, నాయకులు సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, పూసపల్లి సరస్వతి, మాట్ల మధు, చెన్నమనేని వెంకట్రావు, పడిగెల రాజు, అబ్బాడి అనిల్‌రెడ్డి, సిలువేరి చిరంజీవి, గుగ్గిల్ల ఆంజనేయులు, కొత్త సంతోష్ గౌడ్, ఫారుఖ్, అఫ్రోజ్ ఉన్నారు. అలాగే ముస్తాబాద్ మండల కేంద్రం నుంచి పార్టీ శ్రేణులు భారీ ర్యాలీతో నినదిస్తూ తరలివెళ్లారు. ఇక్కడ ఎంపీపీ జనగామ శరత్‌రావు, నాయకులు అక్కరాజు శ్రీనివాస్, సురేందర్ రావు, విజయరామారావు, వెంకట్‌నర్సింగ రావు, కొమ్ము బాలయ్య, భరత్, మంద బాల్ రెడ్డి, సంతోష్‌రావు, నరసింహారెడ్డి, నర్సయ్య, మల్లేశ్‌యాదవ్, సంతోష్‌గౌడ్, జాంగీర్, మనోహర్, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మణ్ ఉన్నారు.

సిరిసిల్ల రూరల్: కేసీఆర్ పర్యటన కోసం తంగళ్లపల్లి నుంచి వెళ్తున్న నాయకులు

నీటి ఎద్దడి లేకుండా చర్యలు

- డీపీవో వీరబుచ్చయ్య

గండిలచ్చపేటలో నీటి సరఫరా తీరును తెలుసుకుంటున్న డీపీవో వీరబుచ్చయ్య, ఎంపీడీవో

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 5: గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేకాధికారి వీరబుచ్చయ్య అధికారులకు సూచించారు. తంగళ్లపల్లి మండలం గండిలచ్చపేట, రాళ్లపేట, కస్బెకట్కూర్, మండెపల్లి, పద్మనగర్ గ్రామాల్లో నీటి సరఫరా తీరును శుక్రవారం ఆయన పర్యవేక్షించారు. పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు యాక్షన్ ప్లాన్ మూడు రకాలుగా తయారు చేసుకొని నీటి సమస్యలు లేకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అదే విధంగా పంచాయతీ అవార్డుల కోసం మండలం నుంచి అత్యధిక గ్రామ పంచాయతీలు పోటీలో ఉండాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఆన్‌లైన్ ప్రకియను వేగవంతంగా పూర్తి చేయించాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో జోగం రాజు, కార్యదర్శులు నీరజ, రఘు, జరీనా, రాజు, జీపీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

అభినేత పర్యటనలో దొంగల చేతివాటం

వేములవాడ, ఏప్రిల్ 5: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎండిన పంటలను చూసేందుకు బోయినపల్లికి శుక్రవారం రాగా, పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు, ప్రజలు తరలివచ్చారు. దీంతో సందట్లో సడేమీయా అన్నట్లుగా గుర్తుతెలియని దుండగులు చేతివాటం ప్రదర్శించారు. రత్నంపేటకు చెందిన నగేశ్ ఫోన్ చోరీకి గురికాగా, బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన స్వామి రూ.5,500, రత్నంపేట చెందిన తిరుపతిరెడ్డి రూ.10వేలు చోరీకి గురయ్యాయి. కార్యక్రమం అనంతరం జేబులు తడుముకున్న నాయకులు నగదు చోరీ గురుకావడంతో అవాక్కయ్యారు.

ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి

వేములవాడ/కోనరావుపేట/ సిరిసిల్ల రూరల్/ముస్తాబాద్/వేములవాడ రూరల్/బోయినపల్లి, ఏప్రిల్ 5: బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జగ్జీవన్‌రామ్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగ్జీవన్‌రామ్ చేసిన సేవలను కొనియాడారు. వేములవాడ రూరల్ మండల చెక్కపల్లిలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, వేములవాడ బార్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు గుడిసె సదానందం ఆధ్వర్యంలో, కోనరావుపేట మండలం నిమ్మపల్లిలో ఐక్యవేదిక లైవ్ జిల్లా అధ్యక్షుడు బానోతు నరేశ్ ఆధ్వర్యంలో, జిల్లా కేంద్రంలోని 17వ పోలీస్ బెటాలియన్‌లో, బోయినపల్లి మండల పరిషత్‌లో ఎంపీపీ వేణుగోపాల్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు కొండయ్య ఆధ్వర్యంలో, ముస్తాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు.

వేమువాడ: జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

తల్లిని కొట్టి.. తనువు చాలించి

రుషి (ఫైల్)

- ఉరేసుకొని యువకుడి బలవన్మరణం

వేములవాడ, ఏప్రిల్5: ప్రతిరోజూ వేళపాల లేకుండా ఇంటికి వస్తున్న ఆ పెద్దకొడుకు తల్లి మందలించగా, క్షణికావేశంలో అతడు ఆ తల్లిని కొట్టాడు. ఆ తర్వాత కొద్దిసేపటి తర్వాత పశ్చాత్తాపపడి ఉరేసుకొని తనువు చాలించిన ఘటన వేములవాడ పట్టణంలో చోటుచేసుకున్నది. ఉప్పుగడ్డ వీధికి చెందిన నేరెళ్ల అంజయ్య-లక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. పెద్దకుమారుడు రుషి(18) ప్రతి రోజూ అర్ధరాత్రి తర్వాత ఇంటికి వస్తున్నాడు. తండ్రి ఇప్పటికే తాటిచెట్టు పైనుంచి పడి మంచాన పడ్డాడని, ఇంట్లో చెల్లెతమ్ముడు ఉండగా.. ఇలా అర్ధరాత్రి రావడం ఏంటని తల్లి లక్ష్మి గురువారం రాత్రి రుషిని మందలించింది. దీంతో కోపోద్రోక్తుడైన రుషి తల్లిపై దాడి చేశాడు. తర్వాత ఇంటి నుంచి వెళ్లిపోయాడు. శుక్రవారం వేకువజామున ఇంటి భవనం పై అంతస్తుకు చేరుకొని ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రుషి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌చార్జి సీఐ శ్రీనివాస్ తెలిపారు.

మధ్యంమత్తులో హల్‌చల్

కోనరావుపేట, ఏప్రిల్ 5: మామిడిపల్లి గ్రామంలో అర్ధరాత్రి వేళలో ఇద్దరు వ్యక్తులు మద్యం మత్తులో ద్విచక్ర వాహనంపై వచ్చి హల్‌చల్ చేశారు. కిరాణషాపు ఇంటి డోర్లు కొడుతూ బయటకు రావాలని బెదిరించారు. అంతేకాకుండా కర్రలతో ఇంటిముందు వస్తువులను ధ్వంసం చేశారు. విలువైన ఫ్రిడ్జిని పగలగొట్టారు. దీంతో ఇంట్లో ఉన్నవారు బిక్కుబిక్కుమంటూ రాత్రంతా ఆందోళన చెందారు. ఉదయం లేచి చూసేసరికి వస్తువులన్నీ చిందర వందరగా పడిఉండడంతో వాపోయారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, త్వరలోనే పట్టుకుని చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

కొండాపూర్, తెనుగువానిపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు, డీసీఎంఎస్ ఇన్‌చార్జి తిరుపతి

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కోనరావుపేట, ఏప్రిల్ 5: కొండాపూర్‌లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సీఈవో కేశవులు శుక్రవారం ప్రారంభించారు. ఇక్కడ సింగిల్‌విండో డైరెక్టర్ మామిడి రమ, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు. అజ్మీరాతండాలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెంటర్‌ను ఏపీఎం రాకేశ్ ప్రారంభించారు.

ఇల్లంతకుంట, ఏప్రిల్5: రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డీసీఎంఎస్ ఇన్‌చార్జి కడగండ్ల తిరుపతి సూచించారు. తునుగువానిపల్లి, రంగంపేటలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. ఇక్కడ రైతులు ఉన్నారు.

వృద్ధుడి ఆత్మహత్య

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 5: నారాయణపూర్‌కు చెందిన సిరిపురం ముత్తయ్య(65) కుటుంబ సభ్యుల మధ్య చిన్నపాటి గొడవ జరిగింది. దీంతో మనస్తాపం చెందిన ముత్తయ్య గత బుధవారం పొలం వద్దకు వెళ్లి పురుగుల మందు తాగాడు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు గమనించి వెంటనే సిరిసిల్ల ఏరియా దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ముత్తయ్య (ఫైల్)

సంస్కృతీ సంప్రదాయాలకు 'శిశుమందిర్' నిలయం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, ఏప్రిల్ 5: శిశుమందిర్ పాఠశాల సంస్కృతీ సంప్రదాయాలకు నిలయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక శిశుమందిర్ పాఠశాల వార్షికోత్సవం నిర్వహించగా, ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తేనే ఉన్నతస్థాయికి ఎదిగే అవకాశం ఉందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్‌కు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ కృషి చేయాలన్నారు. పిల్లలకు డబ్బు, ఆస్తి ఇవ్వకపోయినా, చదువుకునే అవకాశం కల్పించాలని సూచించారు. చిన్నప్పటి నుంచి పెద్దల పై గౌరవభావం, భక్తిభావం నేర్పిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు తోడ్పాటు కల్పించేలా పాఠశాల కృషి చేస్తున్నదన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఇక్కడ పూర్వ ప్రధానాచార్యులు న్యాలమడుగు శంకరయ్య, హెచ్ఎం చిలుక గట్టు, పాఠశాల సమితి, కమిటీ కార్యదర్శి గర్శకుర్తి వెంకన్న, పాఠశాల అధ్యక్షుడు డాక్టర్ మనోహర్, సభ్యులు మోటూరి మధు, దామోదర్‌రెడ్డి, గోపాల్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రోడ్డు దాటుతుండగా.. బస్సు ఢీ

- రిటైర్డ్ పోస్ట్ ఆఫీస్ ఉద్యోగి మృతి

తిమ్మాపూర్, ఏప్రిల్ 5: జిల్లా కేంద్రంలోని రామచంద్రపురం కాలనీకి చెందిన రిటైర్డ్ పోస్ట్ ఆఫీస్ ఉద్యోగి చిక్యాల సాగర్ రావు(69) నుస్తులాపూర్ స్టేజీ వద్ద రోడ్డు దాటుతుండగా ప్రైవేట్ బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సాగర్‌రావు మరికొందరు కారులో హుస్నాబాద్‌లో ఫంక్షన్‌కు హాజరై కరీంనగర్ వైపు వస్తుండగా.. నుస్తులాపూర్ స్టేజీ సమీపంలో వాటర్ బాటిల్ కొనేందుకు ముగ్గురితో కలిసి రోడ్డు దాటుతున్నాడు. తనతోపాటు ఉన్నవారు రోడ్డు దాటగా.. రోడ్డు చివరకు ఉన్న సాగర్‌రావును హైదరాబాద్ వైపు వెళ్తున్న ప్రైవేట్ బస్సు ఢీకొట్టింది. దీంతో సాగర్‌రావు అక్కడికక్కడే మృతిచెందాడు. అతడికి భార్య, కుమారుడు, కూతురు ఉండగా.. కొడుకు పక్షవాతంతో మంచానికే పరిమితమయ్యాడు. కుటుంబానికి ఈయనే పెద్ద దిక్కుగా ఉన్నారు. ప్రమాదంతో రాజీవ్ రహదారిపై వాహనాలు నిలిచిపోగా, ఎల్ఎండీ ఎస్ఐ చేరాలు, పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేసి, మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★Wanted Agents, Associates Franchise throughout Telangana for Abroad Medical College Admission. 8881116865 / 8881115253.
NT-311882-All
CHANGE OF NAME
★I, N RATHAN KUMAR, S/O. Raja Ram, R/o. H.No. 1-2-351/1/3/2, Prakasham Road, Korutla, Jagityal, TS. Changed My Name as NALLA RATHAN, S/o. Nalla Rajaram.
NT-328964
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

సపోట తోట దగ్ధం

కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 5: ఇరుకుల్ల గ్రామంలోని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి చెందిన ఎకరన్నర సపోట తోట ప్రమాదవశాత్తు శుక్రవారం మధ్యాహ్నం అగ్నికి ఆహుతైంది, స్థానికులు ట్రినిటి కాలేజీ సిబ్బందికి సమాచారం అందించగా, వారు అగ్నిమాపక వాహనానికి ఫోన్‌చేయడంతో సిబ్బంది వచ్చి మంటలు ఆర్పారు. దాదాపు 150 సపోట చెట్లతోపాటు, కరెంట్ తీగలు, తోటలో ఉన్న తాడి చెట్లు కూడా కాలిపోయాయని స్థానికులు తెలిపారు.

మక్కజొన్న పంట దగ్ధం

సైదాపూర్, ఏప్రిల్ 6: గొడిశాలలో షార్ట్ సర్క్యూట్‌తో రెండు ఎకరాల్లో మక్క పంట దగ్ధమైందని గ్రామస్తులు తెలిపారు. వారి కథనం ప్రకారం వివరాలు.. గొడిశాలకు చెందిన తాడూరి రాజ్‌కుమార్ రెండెకరాల్లో మక్క పండిస్తున్నాడు. శుక్రవారం షార్ట్‌సర్క్యూట్ కారణంగా రెండు ఎకరాల్లో పంట మొత్తం కాలిపోయింది. బాధిత రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రూ.7.50 లక్షల పట్టివేత

పెగడపల్లి, ఏప్రిల్ 5: వాహనాల తనిఖీల్లో భాగంగా పోలీసులు మండలకేంద్రంలో శుక్రవారం రూ.7.50 లక్షల నగదును పట్టుకున్నారు. ఎస్ఐ జాడి రామకృష్ణ ఆధ్వర్యంలో ఏఎస్ఐ సత్తయ్య, సిబ్బంది పెగడపల్లి సమీపంలో వాహనాల తనిఖీ చేపట్టారు. మండలంలోని రాంబధ్రునిపల్లికి చెందిన పల్లె గంగారెడ్డి బైక్‌పై రూ.7.50 లక్షల నగదును తీసుకెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు.

నిందితుల అరెస్ట్

కథలాపూర్, ఏప్రిల్ 5: కోరుట్లలోని అల్లమయ్యగుట్ట ప్రాంతానికి చెందిన సదుల నరేశ్, కడమంచి ప్రశాంత్ ఈనెల 4న రాత్రి బైక్‌పై రాజారాం తండాకు వచ్చారు. ఒంటరిగా ఉన్న వృద్ధురాలు బిక్కి మెడలో నుంచి అర తులం బంగారు గొలుసును లాక్కెళ్లారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో గాలింపు చేపట్టారు. శుక్రవారం ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా చోరీ చేసినట్లు అంగీకరించారు. ఈ మేరకు సదుల నరేశ్, నడమంచి ప్రశాంత్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ పేర్కొన్నారు.

ఉపాధ్యాయుడిపై డీఈవోకు ఫిర్యాదు

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 5: పాఠశాల ఉపాధ్యాయులకు సంబంధించిన జీతభత్యాలు ఎల్ఎండీ కాంప్లెక్స్ అధికారి స్వాహా చేశారని ఆరోపిస్తూ, ఆ ఉపాధ్యాయుడిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయుల సంఘాల ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. మార్చి 2022లో మెడికల్ లీవ్ వాడుకున్న ఉపాధ్యాయుల జీతాలు పెండింగ్‌లో పెట్టి, ట్రెజరీ టోకెన్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇన్‌కంట్యాక్స్ సైతం అదనంగా వసూలు చేశారన్నారు. ఇలా పలు రకాలుగా ఇబ్బందులకు గురిచేశారని, ఈ అంశంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక్కడ సంఘాల నాయకులు తిరుపతి రెడ్డి, శ్రీధర్, శ్రీనివాస్, తిరుపతి, రవి తదితరులు ఉన్నారు.

గుండెపోటుతో బీఆర్ఎస్ కార్యకర్త మృతి

- నివాళులర్పించిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

రాజయ్య (ఫైల్)

రాజయ్య పార్థివదేహం వద్ద నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ముస్తాబాద్, ఏప్రిల్ 5: బీఆర్ఎస్ సీనియర్ నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అభిమాని చేపూరి రాజయ్య(83) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆవునూర్ గ్రామానికి చెందిన చేపూరి రాజయ్య శుక్రవారం చాతిలో నొప్పి వస్తుందని కుటుంబ సభ్యులకు చెప్పగానే వారు జిల్లా కేంద్రంలోని దవాఖానకు తీసుకెళ్లారు. అయితే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. రాజయ్యకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కేసీఆర్‌పై అభిమానంతో ఆయన నాయకత్వంలో తెలంగాణ ఉద్యమబాట పట్టారు. బీఆర్ఎస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు పని చేస్తూ పార్టీలో అందరి మన్ననలు పొందారు. రాజయ్య మృతిపై పలువురు బీఆర్ఎస్ నాయకులు ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

కార్యకర్త కుటుంబానికి రామన్న పరామర్శ

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చేపూరి రాజయ్య పార్థివదేహానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీపీ జనగామ శరత్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బొంపెల్లి సురేందర్‌రావు ఉన్నారు.

నేడు బీఆర్ఎస్ రైతు దీక్ష

హుజూరాబాద్‌టౌన్/ వీణవంక, ఏప్రిల్ 5: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు రైతులకు మద్దతుగా శనివారం రైతు దీక్ష చేపడుతున్నట్లు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హుజూరాబాద్‌లోని తన నివాసంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే దీక్షలో నియోజకవర్గంలోని రైతులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొనాలని కోరారు. కాగా, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో నేడు తలపెట్టిన రైతు దీక్షను విజయవంతం చేయాలని వీణవంక ఎంపీపీ రేణుక-తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

అనిల్‌రావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి

చందుర్తి, ఏప్రిల్ 5: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మూడపల్లి మాజీ సర్పంచ్ జువ్వాడి అనిల్‌రావు తల్లి అంజలిదేవి ఇటీవల మృతి చెందగా, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇక్కడ కథలాపూర్ జడ్పీటీసీ నాగం భూమయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ నాగేశ్వర్‌రావు, మాజీ వైస్ చైర్మన్ సోమా దేవేందర్, తదితరులు ఉన్నారు.

రాజ్యాంగ రక్షణ పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాల మహానాడు నాయకులు

చందుర్తి, ఏప్రిల్ 5: మాల మహానాడు మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని రాజీవ్‌చౌక్‌లో రాజ్యాంగ రక్షణ పోస్టర్‌ను ఆవిష్కరించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఇక్కడ మండలాధ్యక్షుడు నీరటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సిరిగిరి సుధాకర్, ప్రదీప్, మండల నాయకులు సంటి ప్రసాద్, వెల్పుల దేవస్వామి, నీరటి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల కమలాకర్, సంటి బాబు ఉన్నారు.